827) మాళవి / కాంభోజి

ప|| పొలతి జవ్వనమున బూవక పూచె। యెలమి నిందుకు మనమేమి సేసేదే ||

చ|| సతిచింతాలతలలో సంపెంగపూవులు పూచె। మతివిరహపు మేన మల్లెలు పూచె।
అతనునితలపోతను అడవిజాజులు పూచె। హితవు తెలియదింకను ఏమిసేసేదే ||

చ|| తొయ్యలిచెమటనీట దొంతితామెరలు పూచె। కొయ్యచూపు కోపముల కుంకుమ పూచె।
కయ్యపు వలపుల జీకటి మాకులు పూచె। నియ్యెడ చెలియభావ మేమి చేసెదె ||

చ|| మగువరతుల లోన మంకెన పువ్వులు పూచె। మొగికొనగోళ్ళనే మొగలి పూచె।
పొగరు శ్రీవేంకటేశు పొందుల కప్రము పూచె। ఇగురు బోండ్ల మింక నేమి సేసేదే ||